తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం 06 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

## కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి
# గుండెకాయ
### నామ నాగేశ్వరరావు



**వైరా, ఏప్రిల్5(జనంసాక్షి)**
పార్టీకి కార్యకర్తలే గుండెకాయ అని, పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మెలిసి పని చేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.శుక్రవారం వైరాలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మదన్ లాల్ , రాములు నాయక్ తో కలిసి మాట్లాడారు. కార్యకర్తలు కష్ట పడి పని చేయబట్టే నాయకులుగా తాము ఎన్నో పదవులు అనుభవించామని అన్నారు.కాంగ్రెస్ మాయ మోసపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజల్లో ఇప్పుడు మార్పు వచ్చిందని, అవకాశం కోసం ఎదురు చూస్తూ కసితో ఉన్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో ఏకీభవించి , కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ విజయం నాంది కావాలన్నారు. గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేసి మోసపోయినామని గ్రహించిన ప్రజలు ఈసారి కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కసిగా, సైలెంట్ గా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ, జిల్లా ప్రజల వాణిని పార్లమెంట్ లో వినిపించాలంటే తప్పని సరిగా బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించా లన్నారు .బీజేపీ, కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఏనాడు పార్లమెంట్ లో ప్రజల పక్షాన నోరు విప్పలేదన్నారు. తెలంగాణ బిల్లు మిగతా 2లో..



### ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి
### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్5(జనంసాక్షి)**
మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి మిగతా 2లో..

## మహిళల భద్రతకు ప్రాధాన్యం

వేదింపులకు పాల్పడే వారిపై
కఠిన చర్యలు

పూర్తి భద్రతనిస్తున్న ఖమ్మం
కమీషనరేట్ షీ టీమ్స్

పోలీస్ కమీషనర్
సునీల్ దత్

8లో..



## బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో
# నివారించాలి

కబ్జా కోరల్లో ప్రభుత్వ భూమి
ప్రభుత్వ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ల నుండి కాపాడాలి
గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి
జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం



చండూర్ , ఏప్రిల్ 5,(జనం సాక్షి)
చండూరు మండలంలో ప్రభుత్వ వెంచర్ భూములు, కబ్జాలకు గురౌతున్నాయని, వాటిని కాపాడాల్సిన అవసరం సంబంధిత అధికారులకు ఉందని చండూరు జడ్పిటిసి కర్ణాటి వెంకటేశం అన్నారు.శుక్రవారం మిగతా 2లో..

## మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో
## బాబు జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలు

**నల్గొండటౌన్, ఏప్రిల్ 05(జనంసాక్షి)**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రైతు సత్యాగ్రహ దీక్షా కార్యక్రమంలో
## పాల్గొన్న బిజెపి నాయకులు

**నల్గొండటౌన్, ఏప్రిల్ 05(జనంసాక్షి)**
ప్రజా రైతు వ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి,రాష్ట్రంలో కరువు ఒక నాటకం, బూటకం, కృత్రిమం రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి.బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు ఆరూ గ్యారెంటీలు, 60 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నల్గొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి రైతన్నల సమస్యలపై బీజేపీ నిరంతర పోరాటం బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ప్రజా రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రైతులు తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు అన్నారు బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సత్యాగ్రహం ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ మిగతా 2లో..

## కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి గుండెకాయ: నామ నాగేశ్వరరావు

పెట్టినప్పుడు మొదటి ఓటు తానే వేశానని గుర్తు చేశారు. రైతు బిడ్డగా ప్రజల కష్టాలు కళ్లారా చూశానని, 10 ఏళ్ల అభివృద్ధి ఎలా ఉంది ? ఇప్పుడెలా ఉందో చూస్తున్నామని అన్నారు. తాగు, సాగు నీరు లేక ఎండిన పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయి ,ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. ఎల్లవేళలా కార్యకర్తలకు వెన్నుదన్నుగా అండగా నిలుస్తానని అన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామను గెలిపించి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలన్నారు. నామ గెలుపునకు ప్రతి ఒక్కరం కంకనబద్ధులము కావలన్నారు. కాంగ్రెస్ మాయ, మోసపు మాటలను నమ్మి మోసపోయిన ప్రజలు ఎన్నికల కోసం నిశ్శబ్దంగా కసితో ఎదురు చూస్తున్నారని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే లు మదన్ లాల్, రాములు నాయక్ మాట్లాడుతూ అబద్ధాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో మట్టి కరిపించాలని అన్నారు. బీఆర్ ఎస్ కు క్షేత్ర స్థాయిలో బలమైన క్యాడర్, కార్యకర్తలు ఉన్నారని, నామను అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు గిఫ్టుగా ఇద్దామన్నారు. నామ అజాత శత్రువని, అందరికీ కావాల్సిన నాయకుడు నామను అందరం కలిసి కట్టుగా ముందుకు సాగి, గెలిపించుకోవాలని రాములు నాయక్ అన్నారు.

కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల్లో మార్పు వచ్చిందని, ఉత్తమ పార్లమెంటేరియన్ నామను మళ్లీ పార్లమెంట్ కు పంపేందుకు శక్తియుక్తులను ప్రదర్శించాలన్నారుబాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మదన్ లాల్, రాములు నాయక్, కొండబాల కోటేశ్వరరావు, సీతారాములు,లాల్ అహ్మద్, రవి, విశేశ్వరరావు, జీవన్,మాదినేని సునీత,కాపా మురళీ కృష్ణ, నంబూరి కనకదుర్గ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సత్యాగ్రహ దీక్షా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలను నమ్మి ప్రజలు రైతులు టిఆర్ఎస్ నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేక తీర్పునిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ప్రజలు రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలన పూర్తయిన రైతు సమస్యలపై నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు, రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడిన ప్రభుత్వం పాలనలో వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలమైందని, వాగ్దానాలకు, వ్యవహారాల అమలకు పూర్తిగా తేడా ఉందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు వాగ్దానాలు గానే మిగిలిపోతున్నాయని హామీల అమలులో చొరవ తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పలుమార్లు క్యాబినెట్ మీటింగ్లు జరిగిన రూ.2 లక్షల రైతు రుణమాఫీ పై నిర్ణయం తీసుకోకపోవడం దారుణమన్నారు. రైతు భరోసా నమ్మకద్రోహం అని రైతుబంధు ను రైతులకు ఎకరాకు రూ. 15000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేటికీ రైతులందరికీ అందించకపోవడం సరైనది కాదన్నారు. బిజెపి ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చే రుణమాఫీ ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రైతుబంధు ఆలస్యం కావడంతో రైతులు తల్ల డిల్లిపోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాణ్యతలేని విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులు ఇక్కట్లు పడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా అనేక మోటర్లు కాగిపోతున్నాయని మోటార్లు కాలిపోవడం ప్రధాన సమస్యగా ఉందన్నారు. దీంతోపాటు రైతులకు సకాలంలో నీరు అందించలేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా వేల ఎకరాల పంట పొలాలు ఎండిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న కరువు ఒక నాటకం బూటకం కృత్రిమమని అభివర్ణించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని రైతుల కు నష్టపరిహారం చెల్లించే విషయంలో ఆలస్యం చేయడం సరైనది కాదన్నారు. రైతు బంధువుగా రైతుల పక్షపాతిగా బిజెపి నిరంతరం పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని మేలుకొలుపు వరకు విశ్రమించేది లేదన్నారు. బిజెపి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలు, 60 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తుందని రైతులకు కింటాకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట ఎండిపోయిన రైతులకు ఎకరాకు 25 వేల నష్టపరిహారం చెల్లించాలని రైతుబంధు రాని రైతులకు వెంటనే రైతుబంధు వేయాలని రైతు కూలీలకు రూ. 12000 చెల్లించాలని, రైతు భరోసా రూ.15000 వెంటనే చెల్లించాలన్నారు. నల్గొండ జిల్లా మంత్రులు కృష్ణ నీటిని ఆంధ్రకు తరలించకపోతుంటే పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు మునగాల వద్ద ఆంధ్రకు వెళ్లే గేట్లు తెరిచారు కానీ తెలంగాణకు వచ్చే గేట్లు మూసివేసిన అడిగే నాథుడు లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు అధికారం నిలబెట్టుకోవడం కోసం తప్ప ప్రజలను పట్టించుకోవడంలేదని, జిల్లా మంత్రులు మిల్లర్లను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన బిజెపి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కే టాక్స్, యుటాక్స్, జే టాక్స్, ఆర్ టాక్స్, పేరుతో కమిషన్లు దండుకుంటున్నారన్నారు. జిల్లాలో కుటుంబ పాలనను అంతం చేయడానికి యువత ప్రజలు రైతులు సిద్ధంగా ఉన్నారని గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం కాషాయ జండా ఎగరాలని కోరుకుంటున్నారన్నారు. రైతులు తిరగబడితే ఏ ప్రభుత్వం తట్టుకోలేదని రైతులను ప్రజలను పట్టించుకోలేని కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిగ్గు లేకుండా బిజెపిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. నల్లగొండ గడ్డను కాషాయ అడ్డ గా మార్చి నల్లగొండ తో పాటు భువనగిరి పార్లమెంటు స్థానాలను బిజెపి గెలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్నా కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, లాలూ నాయక్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి

దళిత మోర్చ నాయకులు నాయకులు పోతెపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి కోశాధికారి పకీరు మోహన్ రెడ్డి కార్యదర్శి పాశం శ్రీనివాస్ రెడ్డి గడ్డం మహేష్ ,అధికార ప్రతినిధి పెరిక ముని, అసెంబ్లీ కన్వీనర్ భూపాల్ రెడ్డి కౌన్సిలర్లు దాసరి సాయి గుర్రం వెంకన్న యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిళ్ళ కాశమ్మ,పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి తిప్పర్తి మండల అధ్యక్షులు పల్లె ప్రకాష్ నల్లగొండ మండల అద్యక్షులు బోగరి అనిల్ కనగల్ మండల అధ్యక్షులు పులకరం బిక్షం యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి గంటగంపు మధు ఉపాధ్యక్షులు నిమ్మల సుధాకర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి గాలి శ్రీను పగిడి మహేష్ బీఎస్వీ ప్రసాద్, నీరజ తార అనుముల దేవి భవాని కూతురు విజయ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నివారించాలి

స్థానిక మండల పరిషత్ సమావేశం వైస్ ఎంపీపీ అవ్వారు గీత అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో వేసవి కాల%శీ%లో గ్రామాలలో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్లదే అన్నారు. సర్పంచుల పదవి కాలం ముగియడంతో,స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీలో విధిగా హాజరై ఏరోజు సమస్యను ఆరోజె పరిష్కరించాలన్నారు. తెరట్ పల్లి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, రోజుకు చొప్పున ఒకరు కుక్క గురవుతున్నారని ఎంపీటీసీ గొరిగే కి సత్తయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు. కొండాపురంలో వాటర్ మ్యానువల్స్ బిల్లులు ఇవ్వాలని ఎంపీటీసీ చేపూరు యాదయ్య సభ దృష్టికి వచ్చారు. బోడంగిపర్తి .చామలపల్లి, నేర్మాట గ్రామాలలో నీటి ఎదటి సమస్యలు ఉన్నాయని సభ దృష్టికి ఎంపిటిసి తీసుకొచ్చారు. జడ్పిటిసి మాట్లాడుతూ ఎవరైనా రైతులు నీటి ఎదుటి ఉన్న గ్రామాలలో రెండు నెలలుగా బోర్ నీళ్లు అందిస్తే గ్రామ పంచాయతీ ద్వారా రూ.8000 చొప్పున చెల్లిస్తారు అన్నారు. పలు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని , ఒక క్వార్టర్ పై అదనంగా 20 రూపాయల బదులు 50 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఎంపీటీసీ చేపూరి యాదయ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లయితే తమకు ఫిర్యాదు చేస్తే వారిపై కేసు నమోదు చేస్తామని ఆప్కారి ఎస్సై కొముల నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఎంపీటీసీలు,సూపరింటెంటు మురళి మనోహర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## గండి యాదన్నకు విప్లవ జోహార్లలు.. షేక్ యాకుబ్ షావలి

### సిపిఐఎంఎల్ మాస్ లైన్ పట్టణకార్యదర్శి..

ఇల్లందు ఏప్రిల్ 5 (జనంసాక్షి)

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల పరిధిలో గల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గండి యాదన్న సంతాప సభ పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈసభలో షేక్ యాకుబ్ షావలి పట్టణ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.. భారతదేశంలో ఫాసిస్టు ప్రమాదం ముంచుకొస్తున్న సందర్భంలో మిలిటెన్సీ నాయకుడు రచయిత, కళాకారుడు, మనకు భౌతికంగా దూరం కావడం ప్రజా సంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు అన్నారు. తన రచనలతో, పాటలతో, ఫాసిస్ట్ ప్రమాదాన్ని ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేసే ఈ సందర్భంలో యాదన్న మనకు దూరం కావడం బాధాకరమే కానీ యాదన్న అందించిన ఉద్యమ స్పూర్తితో ముందుకు సాగాల్సిన కర్తవ్యం చేబునాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రజా పోరాటాలలో భాగస్వామ్యం కావడమే యాదన్నకు మనం అందించే నిజమైన నివాళి,యాదన్న నాలుగుపదుల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు ఈ క్రమంలోనే విప్లవ పార్టీలలో వచ్చిన చీలికలు, మూట వైరుధ్యాలు సైదాంతిక రాజకీయ వైరుధ్యాలలో సరి అయిన విప్లవ పందాను ఎంచుకొని నిలబడ్డాడు అంతిమంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాజకీయాలను బలపరిచి తనతో ఉన్న విప్లవ పటుత్వాన్ని చాటుకున్నాడు.ఇది ఆయనలో ఉన్న గొప్పతనానికి సూచిక అంతేకాదు ఆయన రెండు ప్రభుత్వ ఉద్యోగాలను వదిలేసి విప్లవ రాజకీయాల పక్షాన నిలబడడం ఆయన త్యాగ జీవితానికి నిదర్శనం అని కొనియాడారు. కామ్రేడ్ యాదన్నకు నివాళులు అర్పించడం అంటే ఆయన చూపిన మార్గంలోనే నడిచినప్పుడు మాత్రమే తనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు శేషయ్య వీరన్న పెల్లి మల్లేష్ వేముల గురునాథం సంపత్ బొల్లా సీతారాములు బొల్లి రవి సంపత్ అనబత్తుల నరేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆధ్వర్యంలో..



ఇల్లందు ఏప్రిల్ 5 (జనం సాక్షి న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు భారతీయ సమాజానికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి అని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంగరంగ వైభవంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వేడుకలను నిర్వర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన కృషీవలుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశ పునర్నిర్మాణంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు.సమాజ అభివృద్ధికి అవిశ్రాంతంగా ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఇల్లందు సిఐ కరుణాకర్,మణుగూరు సీఐ సతీష్,ఆర్ఐలు రవి,సుధాకర్,కృష్ణారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు



నాంపల్లి(జనం సాక్షి )
అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు, ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని సమరం సాగించిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిర్మాణ విగ్రహ కమిటీ చైర్మన్ ఎదుళ్ల పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర ఉద్యమకారుడు రాజకీయవేత్త, జగ్జీవన్ రామ్, స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన గొప్ప మేధావి భారత పార్లమెంటులో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే, కాకుండా భారతదేశ ఉప ప్రధానికి, దేశ రాష్ట్రపతిగా పనిచేశారు. జీవితంలో తన పట్ల చూపించిన కుల వివక్షత కారణంగా సామాజిక, అసమానత, వివక్షతల పట్ల చాలా గంభీరంగా ఉన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించారు. భారత రాజ్యాంగపు రూపొందించే సమయంలో ప్రజలకు న్యాయమైన సమాజాన్ని కల్పించడానికి బాబు జగ్జీవన్ రామ్ దళిత జనాభా యొక్క సామాజిక రాజకీయ హక్కుల కోసం ధైర్యంగా వాదించారు. 1946లో జవహర్లాల్ నెహ్రూ యొక్క ప్రాథమిక ప్రభుత్వ అయ్యారు. బాబు జగ్జీవన్ రావు భారతదేశ రాష్ట్రపతిగా కూడా పనిచేశారు. 1952లో కార్మిక మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో 50 ఏళ్ల పాటు ఓటమి ఎరుగని మహానుభావుడు,అఖండ భారతానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప యోధుడికి ఇదే మా నమస్సుమాంజలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, సీనియర్ కాంగ్రెస్ మండల నాయకులు పానగంటి వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు కర్నె యాదయ్య, అంకురం యూత్ అధ్యక్షుడు గాదేపాక రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బుషిపాక నరసింహ, అడ్వకేట్ కోరే శ్రీనివాస్,నేరళ్ల రవి,గడ్డం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని అండగా నిలబడిన వెంపటి గ్రామస్తులు

### మేమున్నామంటూ కుటుంబానికి భరోసా ఇచ్చిన గ్రామస్తులు

### లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటిన గ్రామస్తులు



తుంగతుర్తి ఏప్రిల్ 5 (**జనంసాక్షి**): పక్కింటి వాడు ఇబ్బందులు పడుతుంటే నాకెందుకులే అనే ఈ రోజుల్లో ఓ కుటుంభలోని యువకుడు మరణించడంతో వీధిన పడ్డ ఆ కుటుంబాన్ని మానవత్వంతో గ్రామస్తులందరూ అండగా నిలబడిన సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో చోటుచేసుకుంది ఆ గ్రామానికి చెందిన గో రోజు సురేష్ (32) తన తల్లి మరియు నాయనమ్మతో గ్రామంలో నివసిస్తున్నారు చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో కుటుంబ బాధ్యతలు మీద పడడంతో తప్పని పరిస్థితుల్లో గ్రామం విడిచి లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిని తన నాయనమ్మను పోషించే బాధ్యతను తానే తీసుకున్నాడు . కష్టపడి సంపాదించిన డబ్బును తన తల్లికి పంపేవాడు.. ఈ క్రమంలో ఈ నెల మూడో తేదీన వడదెబ్బ తాగడంతో మరణించాడు. కుటుంబానికి దిక్కైన అశోక్ మరణించడంతో ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. వృద్ధాప్యంలో తమకు ఆసరాగా ఉంటాడు అనుకున్న కొడుకు అర్ధాంతరంగా మరణించడంతో అనాధగా మిగిలారు. దీంతో ఆ యువకుని మరణం పట్ల అతని స్నేహితులు గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్నేహితులు. గ్రామ యువకులు
ముందుకు వచ్చి తామున్నామంటూ భరోసా ఇస్తూ అండగా నిలిచారు అప్పటికప్పుడే గ్రామంలో ఉన్న వాట్సాప్ లో విషయాన్ని షేర్ చేయగానే చిన్న పెద్ద తేడా లేకుండా స్నేహితులు గ్రామస్తులు అందరు కలిసి లక్ష రూపాయలు పోగు చేసే ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి: ఎన్ వై నారాయణ్



కొండమల్లేపల్లి ఏప్రిల్ 5 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు గత అయిదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులు భారీ ఎత్తున ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా కారోబార్స్, బిల్ కలెక్టర్స్ ఉద్యోగుల సంగం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వై నారాయణ్ మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు కాలువలు పలు వీధులు శుభ్రం చేస్తూ వెట్టి చాకిరి చేస్తూ మల్టీపర్పస్ వర్కర్ల జీవనం సాగడం కష్టంగా మారిందని పూట గడవక అర్థాకలితో పస్తులు ఉంటున్నామని అన్నమో రామచంద్ర అనే దుస్థితి నెలకొందని గ్రామ పంచాయతీ కార్మికులు లబోదిబోమంటున్నారన్నారు గత అయిదు నెలలు నుండి గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు తీసుకోకుండానే గ్రామాలను శుభ్రం చేస్తున్నారు గ్రామాల్లో పారిశుద్ధం మంచినీటి, మంచినీటి సరఫరా వీధి బల్బులు హరితవనం పల్లె ప్రకృతి వనం వైకుంఠ ధామాలలో గ్రామ ప్రజలకు సేవలు అందిస్తున్నారని పెండింగ్ లో ఉన్న వేతనాలు వేయడం లేదు కార్మికులు జీవనం కొనసాగించాలంటే ఇబ్బందిగా ఉంది నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి కార్మికులు జీవనం కొనసాగించాలంటే ఇబ్బందిగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు పండుగల ముందు గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలన్నారు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు వారితో పాటు ఈ కార్యక్రమంలో కోట్ల సతీష్, అందుగుల ప్రవీణ్, అందుగుల మధు, ధర్మపురం శ్రీను మరియు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివిబీకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి



కోదాడ టౌన్ ఏప్రిల్ 05 ( జనం సాక్షి ) కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు, బడుగు బలహీన వర్గాలకు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో కుకడుపు సైదులు,కుకడుపు నాగరాజు,పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,బిక్షం,నారోతం రెడ్డి,రామకృష్ణారెడ్డి, గామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువ నీటితో చెరువులు, కుంటలు నింపాలి. అఖిలపక్షా నాయకుల డిమాండ్



నేరేడుచర్ల (జనంసాక్షి):సాగర్ ఎడమ కాలువ నీటితో సూర్యాపేట జిల్లాలోని చెరువులు, కుంటలు నింపి తాగునీటి ఎద్దడి నివారించాలని అఖిలపక్ష నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నేరేడుచర్ల లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాగర్ నీళ్లను ఖమ్మం జిల్లాకు తరలించకు పోతుంటే ఆనాటి ప్రభుత్వాల నుంచి నేటి ప్రభుత్వం వరకు శాసనసభ్యులు, మంత్రులు చోద్యం చూస్తూనే ఉన్నారన్నారు. సాగర్ నీళ్లతో నేరేడుచర్ల, హుజూర్నగర్, కోదాడ చెరువులను నింపే అవకాశం ఉన్నప్పటికీ ఇక్కడి ప్రజల నోళ్లలో మన్నుకొట్టి ఖమ్మం జిల్లాకు తరలించుకుపోతున్నారని విమర్శించారు. నీరు అవసరం ఎంతగానో ఉన్నప్పటికీ జిల్లాకు చెందిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు,బీఎస్పీ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, సిపిఎం నాయకుడు మర్రి నాగేశ్వరరావు, టిడిపి నాయకుడు ఇంజమూరి వెంకటయ్య,జనసేన నాయకుడు సరికొండ నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య,ఎడవెల్లి చంద్రయ్య, ప్రజా సంఘాల నాయకులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి,కర్రీ సతీష్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, చిగుర్ల సాయి చరణ్, తక్కెనపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



నల్గొండటౌన్, ఏప్రిల్ 05(జనంసాక్షి) డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అధ్వర్యంలో ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ రమేష్,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, డిసియర్బి సి.ఐ సైదులు,ఆర్.ఐ సురప్ప నాయుడు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జనజాతరకు నల్లగొండ నుంచి పదివేల మంది

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల, మున్సిపల్ చైర్మన్ బుర్రి - మంత్రి క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం**

నల్గొండటౌన్, ఏప్రిల్ 05(జనంసాక్షి)
తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపు మేరకు నల్లగొండ నియోజక వర్గం నుంచి పదివేల మందితో జన జాతరకు వెళ్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జన జాతర కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు నల్గొండ నుంచి తుక్కుగూడకు కార్యకర్తల వాహనాలు బయలుదేరుతాయని తెలిపారు. పార్టీ శ్రేణులంతా జన జాతర బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వేసవిలో మండే ఎండలను దృష్టిలో ఉంచుకొని సమావేశానికి హాజరయ్యే కార్యకర్తలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు,





మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# డా. బాబు జాగ్జీవన్ రామ్ కి భారత రత్న ఇవ్వాలి ఎర్ర కృష్ణ జాంభవ్



చందంపేట ఏప్రిల్ 5 జనంసాక్షి
దేవరకొండ పట్టణంలో డా. బాబు జాగ్జీవన్ రామ్ గారి 116వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న డివైజెఏసి రాష్ట్ర చైర్మన్ అడ్వాకెట్ ఎర్ర కృష్ణ జాంభవ్ అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ..5 ఏప్రిల్ 1908న జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ అతను ప్రముఖ భారతీయ కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు, అతను షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడాడు. అతను బీహార్‌లో అంటరాని కులంలో జన్మించాడు. సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత, అతని సామాజిక కార్యాచరణ అతన్ని నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకెళ్లింది. అతను 1936 నుండి పార్లమెంటేరియన్ అయ్యాడు మరియు 1986 వరకు పనిచేశాడు. ఇది 50 సంవత్సరాల నిరంతర పార్లమెంటరీ సేవ యొక్క రికార్డు. 1935లో, అంటరానివారిగా పరిగణించబడే కమ్యూనిటీకి సమానత్వాన్ని పొందేందుకు కట్టుబడి ఉన్న ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌ని స్థాపించడంలో అతను కీలకపాత్ర పోషించాడు. అతను జవహర్‌లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వ మొదటి మంత్రివర్గంలో సభ్యుడు. అతను భారత రాజ్యాంగ సభ సభ్యునిగా పనిచేశాడు మరియు అతి పిన్న వయస్కుడైన మంత్రి కూడా. అతను 1970 నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా, తరువాత 1977 నుండి 1979 వరకు ఉప ప్రధాన మంత్రిగా పనిచేశాడు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన దళితుల ఐకాన్ స్థాయికి ఎదిగిన ఆయన 1986లో మరణించే వరకు పార్లమెంటులో పనిచేశారు.. డా.బాబు జాగ్జీవన్ రామ్ గారు అట్టడుగు వర్గాలల్లో జన్మించి ఈ దేశ అత్యున్నత పదవి ఉప ప్రధాని పదవిని అధిరోహించిన గొప్ప మానవతా వాది, ఈ దేశాన్ని ప్రగతి పతంలో నడిపించడానికి అయన చేసిన సేవలు చాలా గొప్పవని, ఈ దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చిన ఘనత డా. బాబు జాగ్జీవన్ రామ్ గారిదే అని పెర్కొన్నారు. అలంటి గొప్ప వ్యక్తికీ భారత రత్న ఇవ్వకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, భారత రత్న కు అన్ని హర్హతలు ఉన్న వ్యక్తి బాబు జాగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జంతుక లింగం, శ్రీనివాస్ గౌడ్, కేతావత్ రమేష్, పేర్ల మహేష్, మల్లేష్ నాయక్, వివిధ కుల, సామజిక, విద్యార్థి, ఉద్యోగ, మేధావి, కవి కళాకారులూ పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

తుంగతుర్తి ఏప్రిల్ 5 (జనం సాక్షి)



అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితమంతా అణగారిన వర్గాల ప్రజలకు సమాన హక్కుల కోసం పోరాటం చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవితమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి మరువ లేనిదని అన్నారు. ఆయన దేశం కోసం చేసిన సేవలు మర్చిపోలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, ముత్యాల వెంకన్న, తడకమల్ల పరుశురాం, ఎస్కే హస్సేన్, ఉప్పుల రామ్ మల్లు, దేవరపు రమేష్, బొంకూరి రమేష్, బొంకూరి రంజిత్, ఎస్.కె మస్తాన్, ఎనగందుల సంజీవ, డేవిడ్, కొండ నాగేశ్వరరావు, ఎస్కే యాకూబ్, పెరమల్లు రమేష్, తదితరులు పాల్గొన్నారు



# రైతు సత్యాగ్రహం దీక్షను విజయవంతం చేయండి

**రైతు సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై డిమాండ్**

దేవరకొండ జనం సాక్షిఏప్రిల్ 5
దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని బస్ స్టాండ్ దగ్గర నేడు శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు రైతు సమస్యలపై "రైతు సత్యాగ్రహం దీక్ష" భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షను విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ రైతుల సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన పిలుపుమేరకు కరువు నెలకొన్న గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించి, రైతులకు నష్టపరిహారం ఎకరానికి 25,000 అందజేయాలని, రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహించే కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ అన్ని విభాగాల నాయకులు, రైతులు, రైతు సంఘాల నాయకులు, రైతు సమన్వయ సమితి నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తుంగతుర్తిలో ఘనంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు..

తుంగతుర్తి ఏప్రిల్ 5 (జనం సాక్షి)



మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, ముత్యాల వెంకన్న, తడకమల్ల పరుశురాం, ఎస్కే హస్సేన్, ఉప్పుల రామ్ మల్లు, దేవరపు రమేష్, బొంకూరి రమేష్, బొంకూరి రంజిత్, ఎస్.కె మస్తాన్, ఎనగందుల సంజీవ, డేవిడ్, కొండ నాగేశ్వరరావు, ఎస్కే యాకూబ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# తెలుగు న్యూస్ యాంకర్ శాంతి స్వరూప్ మృతి తీరని లోటు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు

కోదాడ రూరల్, ఏప్రిల్ 5(జనం సాక్షి)



ప్రముఖ తెలుగు న్యూస్ యాంకర్, వ్యాఖ్యాత శాంతి స్వరూప్ మృతి జర్నలిజానికి తీరని లోటు అని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ప్రాప్టర్ లేని రోజుల్లో స్పష్టంగా వార్తలు చదివి శ్రోతలను ఆకట్టుకున్న గొప్ప వ్యక్తి శాంతి స్వరూప్ అన్నారు. స్పష్టమైన ఉచ్చారణతో వార్తలు చదువుతూ జర్నలిజానికి మార్గదర్శ కులుగా నిలిచారని ఆయన సేవలను స్మరించారు జర్నలిస్టులు శాంతి స్వరూప్ ఆశయాలను సాధించాలన్నారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి



నేరేడుచర్ల( జనంసాక్షి) న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని, సామాజిక ఉద్యమ నాయకులు బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతిని నేరేడుచర్లలోని అరబండి లక్ష్మీనారాయణ భవన్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సామాజిక రాజకీయ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ,ఆర్థిక దోపిడి,కుల వివక్షతలపై, రాజకీయ విధానాలపై జీవితాంతం పోరాటం చేశారన్నారు. మనుధర్మంను వ్యతిరేకించుచు ప్రజా ఉద్యమాలు నిర్మించారని వీరి ఆశయ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరు మల్లయ్య టిడిపి మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ కర్రీ సూర్యనారాయణ రెడ్డి,జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బట్టు మధు, బిఎస్పీ జిల్లా కన్వీనర్ రాపోలు నవీన్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు,బిఎస్పి నాయకులు తక్కెళ్ళ నాగార్జున, కర్రి సతీష్ రెడ్డి,సిపిఎం టౌన్ కార్యదర్శి కోదమ గుండ్ల నగేష్, కెవిపిఎస్ నాయకులు మచ్చ సోమయ్య, గుర్రం ఏసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**- గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ - సిద్దెల తిరుమల రావు**

**- నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన దార్శనికుడు.**

**-అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు**



మణుగూరు, ఏప్రిల్ 05 (జనంసాక్షి): అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుమల రావు బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల కో సం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని , ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయ మన్నారు . ఆలోచనల్లో పరిపక్వత, మాటల్లోని సూటిదనం, నిర్ణయాల్లో లోతైన అవగాహన, కష్టాల్లో కుంగిపోక మొక్కవోని ధైర్యం ఆయన సొంతమని పేర్కొన్నారు. ప్రత్యర్థులతో సైతం ఔరా అనిపించే రాజనీతజ్ఞత, లోతైన విషయ పరిజ్ఞానం తో నాయకత్వ లక్షణాలను కలిగిన వారని కొనియాడారు. కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. భారత ప్రభుత్వ క్యాబినెట్ లో సుదీర్ఘకాలంగా మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించారని, జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ని మరవలేనిదన్నారు . ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ బోయల రమణయ్య, లాయర్ ఇందు నూరి అశోక్ కుమార్ వేంపల్లి సతీష్ కే. సత్తిబాబు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు



బూర్గంపహాడ్ ఏప్రిల్ 05 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బూర్గంపహాడ్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు భారత దేశ మాజీ తొలి ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు, పార్లమెంటరీ నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినారు. రాజకీయ పార్టీలకతీతంగా వేడుకల్లో పలువురు కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ కే వి రమణ, గౌరవ అధ్యక్షులు భూపల్లి నరసింహారావు మాట్లాడుతూ అణిచి వేయబడిన వర్గాల రాజ్యాంగ హక్కుల కొరకై అంకితభావంతో పోరాడిన స్వతంత్ర సమరయోధులని, ఆయన త్యాగాన్ని కొనియాడారు, దళిత సమాజం కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుని, భవిష్యత్తులో వారి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద నాగరాజు, జర్నలిస్టు శ్రీనివాస చారి, ఇరుగు ఈశ్వరరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గాడిద దామోదర్, కేసుపాక రమేష్, అయ్యోరి శ్రీహరి, ఇసంపల్లి నరహరి, బండ్ల వెంకటేశ్వర్లు, కేసుపాక రాంబాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 5 (జనం సాక్షి)

భారతదేశ తొలి ఉప ప్రధాని,సంఘ సంస్కర్త,దళిత బాంధవుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. మండలంలోని నాయుడుపేట గ్రామంలో శుక్రవారం జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల



శ్రేయస్సు కోసం,దళితుల అభ్యున్నతి కోసం అనుక్షణం పరితపించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. దేశంలో కులం,మతం పేరుతో బిజెపి అనేక ప్రాంతాల్లో హింస రేపి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని,దేశవ్యాప్తంగా ఉన్న దళితులు,బహుజనులు,మైనార్టీలు ఏకమై రాబోయే ఎన్నికల్లో బిజెపిని గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు నందిగామ కృష్ణ,నూకల బాలరాజు,చింతల శ్రీను, బాబురావు,ఆంటోనీ, రాము, నాగరాజు, రవి,దినేష్,చంటి, రాంబాబు, పుల్లారావు, లక్ష్మయ్య,మైసమ్మ,లక్ష్మి,సామ్రాజ్యం,కళ్యాణి,ఉష, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివని.

చింతపల్లి ఏప్రిల్ 05(జనం సాక్షి)

బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివని పోలే యాదయ్య అన్నారు. చింతపల్లి మండలం వింజమూర్ గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని అన్నారు. ఈ జయంతి వేడుకల్లో , ఆరెకంటి రాధాకృష్ణ, ఏర్పుల డావలయ్య, పోలె చంద్రశేఖర్, పోలె చిన్న, ఆరెకంటి భార్గవ్, ఆరెకంటి కోటేష్, ఆరెకంటి విజయకుమార్, పోలే సైదులు, ఏర్పుల అర్జున్, ఏర్పుల మల్లేష్ పాల్గొన్నారు.

## బొగ్గు రవాణా టెండర్లు రద్దు చేయాలని వంటావార్పుతో నిరసన

టేకులపల్లి, ఏప్రిల్ 5 (జనం సాక్షి):



కోయగుడెం ఓసి నుంచి ఇల్లందు కు బొగ్గు రవాణా టెండర్ ను రద్దు చేయాలని కోరుతూ టిప్పర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కోయగూడెం ఓసి సమీప గ్రామం వద్ద వంటా వార్పు కార్యక్రమం అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తమ ఆందోళనను సింగరేణి అధికారులు ,తక్కువ రేటు కు టెండర్ వేసిన కాంట్రాక్టర్ కు కనువిప్పు కలిగి టెండరు రద్దు చేసుకోవాలని ఆశిస్తున్నామని తెలిపారు. లేదంటే మా పరిస్తితి ,మా లారీల పై పనిచేస్తున్న కార్మికులది రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో రామారావు ,సురేష్ ,వీరన్న ,వెంకన్న ,నరేష్ ,రవి ,తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఉదయ్ చందర్



టేకులపల్లి, ఏప్రిల్ 5 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ కిసాన్ టేకులపల్లి మండల అధ్యక్షులుగా ఉల్లోజి ఉదయ్ చందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వగృహం కోయగూడెంలో శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులు అందజేశారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ తదితరులు ఉన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం 116 వ జయంతి వేడుకలు

**భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాదీపం... అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్**



దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 5

స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, తన పరిపాలన తక్షతతో అఖండ భారత వానికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా శుక్రవారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి , సభ్యులతో కలిసి బాబు జగ్జీవన్ రాం పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన మహనీయులని మరవరాదని, జగ్జీవన్ రాం గొప్ప సంఘ సంస్కర్త అని,స్వాతంత్ర సమరయోధుడు అని, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడని, అలాంటి మహనీయుల ఆశయ సాధనకై యువత ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, కే.పంతుల నాయక్, పీజే శాంసన్, లీగల్ అడ్వైసర్ ఉమా మహేష్, వైయస్ కరుణాకర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, సలేశ్వర్ యాదవ్, కిషన్ లాల్, డైరెక్టర్ వాసు, శ్రీనివాస్ యాదవ్, హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, చంద్రశేఖర్,వంగురు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వెంకటేష్, కరాటే మాస్టర్ శ్రీను, అజయ్ చంద్ర, డాన్స్ మాస్టర్ జగన్, పవన్, పృద్వి, డాన్స్ మాస్టర్ బుజ్జి, రజాక్, దేవ్ సింగ్ ,కార్తీక్, దనుష్,యశ్వంత్, సంజయ్, ప్రసన్న, ఆకాష్ వెన్నల,రాజు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

టేకులపల్లి, ఏప్రిల్ 5 (జనం సాక్షి):

మండల కేంద్రంలో లచ్యతండా గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ కుమారుడి వివాహ ఫంక్షన్ కి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ ఆశీర్వదించారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల సిబ్బంది,పోలీసులు..

మధిర ఆర్.సి ఏప్రిల్ 5: (జనంసాక్షి)

ఎన్నికల కోడ్ నేపథ్యంలోమధిర మండలం ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వాహనాన్ని ఎన్నికల సిబ్బంది మరియు పోలీసులు తనిఖీ చేశారు. శుక్రవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వల్ప పర్యటన నిమిత్తం మధిర వచ్చిన సందర్భంగా డిప్యూటీ సీఎం వాహనాన్ని ఎన్నికల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క వారికి పూర్తిగా సహకరించారు. అక్కడనుండి మల్లు భట్టి విక్రమార్క నేరుగా మండలంలోని మర్లపాడు గ్రామాన్ని చేరుకొగానే గ్రామంలో పెద్ద ఎత్తున స్వాగతం లభించింది. ఇటీవల వివాహం జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కుమార్తెను, అల్లుడను ఆశీర్వదించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంట వైరా ఎమ్మెల్యే మాలోత్ రామ్దాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు మరియు జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎక్స్.ఎల్.ఆర్ కు 31 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

### విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చు కోవాలి.. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం ఆర్సి,ఎప్రిల్5(జనంసాక్షి)

ఖమ్మం పట్టణంలోని అతిపెద్ద ఇంజనీరింగ్ కళాశాల యస్.బి.ఐ.టి.లో ఎక్స్.ఎల్.ఆర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ముఖ్య అతిధిగా హాజరైన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, గ్లోబలైజేషన్ దృష్ట్యా ప్రపంచ పోకడలను అనుసరించి ఉన్నత ప్రమాణాలను పెంపొందించుకోవాలని సూచించారు.కష్టపడి తమ గమ్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు వారి బిడ్డలుగా సాధించాలని, విద్యార్థులకు కావలసిన తోడ్పాటు కళాశాల నుండి ఎప్పుడు ఉంటుందని ఉన్నత నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్య అందించడమే తమ లక్ష్యమని గుండాల కృష్ణ ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఎక్స్.ఎల్.ఆర్ వంటి ప్రముఖ కంపెనీలో తమ విద్యార్థులు 31 మంది ఎంపిక అవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు.మూడు దశలలో నిర్వహించిన ఈ నియామకాలలో 258 మంది విద్యార్థులు




పాల్గొనగా ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా 124 మంది విద్యార్థులు గ్రూప్ డిస్కషన్కు అర్హత సాధించారు.కాగా హెచ్.ఆర్ కు 78 మంది అర్హులు అవ్వగా చివరకు 31 మందిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ వార్షిక సంవత్సరంలో ఇప్పటికి 352 మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించామని వారు తెలిపారు.సాఫ్ట్వేర్ టెస్టింగ్ మరియు డెవలపర్ ఉద్యోగాలకు నిర్వహించిన ఈ ప్రాంగణ నియామకానికి అర్హత సాధించిన వారికి వార్షిక ఆదాయంగ 3.5 నుండి 6.0 లక్షలు అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి.రాజ్ కుమార్ తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నియామకాలను నిర్వహించి తమ కళాశాల విద్యనభ్యసించిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు మరిన్ని కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్స్.ఎల్. ఆర్ సీనియర్ హెచ్.ఆర్. అవినాష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎం కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్,గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని మతోన్మాదం నుండి కాపాడుకుందాం: శీలం నరసింహారావు

మధిర ఆర్.సి ఏప్రిల్ 5: (జనంసాక్షి)

దేశాన్ని మతోన్మాద శక్తుల నుండి కాపాడుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు పిలుపునిచ్చారు. బోడేపూడి భవన్ లో శుక్రవారం జరిగిన సాధారణ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు మాట్లాడుతూ రానున్న లోక్సభ ఎన్నికల్లో మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలని, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధానాలను తిప్పి కొట్టాలని దేశంలో రైతులు కార్మికులు పేద ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు సాధారణ పేద ప్రజల బ్రతుకులుఅత్యంత దయనీయమైన పరిస్థితిని చేరుకున్నాయని, ఉపాధి లేక నిరుద్యోగ యువతపెద్ద సంఖ్యలోదేశం దాటి వెళు తున్నారని,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలుసాధారణ ప్రజల బతుకులను మరింత దయనీయంగా మార్చారని, దేశంలో అభివృద్ధి అనేది మతఘర్షణలు లోనూ, ఆర్థిక అసమానతలు లోనూ, ఆదాని అంబానీ ఆస్తుల్లోనూ, కార్పొరేట్ కంపెనీలు



బిజెపికి ఇచ్చే ఎన్నికల బాండులోనూ ఆర్దిక నేరగాళ్లు దేశాన్ని వదిలి పారిపోవడం లోనూ ఉందన్నారు.విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, ఆచారాలు, ఆహారపు పద్ధతులు కలగలిసిన భారతదేశాన్ని దేశ ప్రజల హక్కులని కేంద్ర ప్రభుత్వం కాల రాయాలని చూస్తుందని అన్నారు. కాబట్టి ప్రజలు మతోన్మాద, వ్యతిరేక లౌకిక ప్రజాస్వామ్య వామపక్ష వాదులకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు, మండవ పనింద్రకుమారి, పడకంటి మురళి, మద్దాల ప్రభాకర్, తేలపోలు రాధాకృష్ణ, వడ్రానపు మధు, పల్లె కంటి వెల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబ సభ్యులకు ఆర్ధిక సహాయం ..

తుంగతుర్తి ఏప్రిల్ 5 (జనం సాక్షి)

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పూసపల్లి వెంకన్న (48) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగ కరివి రాల గ్రామానికి చెందిన అతని మిత్రులు శుక్రవారం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం వెంకన్న కుటుంబ సభ్యులకు 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో వెలుగు వెంకన్న. బొనగిరి జనార్ధన్. మోర సురేష్ .మహేష్ .సందీప్. శ్రీకాంత్. వినయ్. విజయ్. లోకేష్. దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

చింతపల్లి ఏప్రిల్ 05(జనం సాక్షి)

చింతపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ,బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మార్వో పి విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు...



## ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్న లారీ ఓనర్స్

**- మోటార్ ఫీల్డ్ అంటేనే నల్లని రోడ్లపై ఎర్రని రక్తపు ధారల జీవితం.. - డ్రైవర్ల కు, క్లీనర్ల కు పెన్షన్ పథకం అమలు చేయాలి..**

మణుగూరు, ఏప్రిల్ 05 (జనంసాక్షి):
ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన లారీ ఓనర్ కం డ్రైవర్ పిచ్చయ్య కు మణుగూరు ఏరియా లారీ యజమానులు డ్రైవర్లు హెల్పర్లు సంయుక్త ఆధ్వర్యంలో రూ 83 వేల ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కొన్ని రోజుల క్రితం రామానుజవరం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి శాశ్వత అంగవైకల్యం ఏర్పడి దిక్కుతోచని స్థితిలో ఉన్న స్థానిక అశోక్ నగర్ కు చెందిన లారీ ఓనర్ కం డ్రైవర్ పిచ్చయ్య కు స్థానిక లారీ యజమానులు , డ్రైవర్లు, హెల్పర్లు సహాయ సహకారంతో పిచ్చయ్య కుటుంబ సభ్యులకు రూ 83 వేల ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ సందర్భంగా లారీ యజమానులు మాట్లాడుతూ మోటార్ ఫీల్డ్ అంటేనే రక్తపు కూడు అని,నల్లని రోడ్లపై ఎర్రని రక్తపు ధారల జీవితమని తెలిసి కూడా మోటార్ ఫీల్డ్ లో పనిచేయటం అనేది ఒక మక్కువ అని ధైర్యం ఉన్నవాడే లారీ యజమానులు డ్రైవర్లు, హెల్పర్లుగా కొనసాగుతారని మోటారు రంగంపై అనుభవం ఉన్న పెద్దలు చెబుతారని



అదే సమయంలో రోడ్డు ప్రమాదాల పట్ల కూడా ప్రతి లారీ ఓనర్, డ్రైవర్, హెల్పర్లు అప్రమత్తంగా ఉండాలని తమ జీవితంతో పాటు తన కుటుంబం గురించి ఆలోచించాలన్నారు. రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనాలు, పాదచారుల పట్ల కూడా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. పిచ్చయ్య త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా లారీ యజమానులు, డ్రైవర్లకు, హెల్పర్లకు 50 లక్షల జీవిత భీమా పథకాలు వర్తింపచేయాలని, ప్రమాదాలలో అంగవైకల్యం ఏర్పడిన యజమానులు మరియు డ్రైవర్ క్లీనర్లకు కుటుంబ పోషణ నిమిత్తం పెన్షన్ పథకం అమలు చేయాలని లారీ యజమానులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో లారీ యజమానులు జున్నూరు వెంకన్న బాబు, స్వామి, , మిడిదొడ్ల నాగేశ్వరరావు, తూపూడి శ్రీనివాస్ రావు, కనకయ్య, లాలు, చింటూ, బాలకృష్ణ, నాగయ్య, వెంకన్న, దామల్ల లక్ష్మణ్, రవి ,మురళి,వలి, సింహాచలం,బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

## వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

## పూర్తి భద్రతనిస్తున్న ఖమ్మం కమీషనరేట్ షీ టీమ్స్

## పోలీస్ కమీషనర్ సునీల్ దత్



ఖమ్మం అర్బన్,ఎప్రిల్5(జనంసాక్షి)

ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఐపీఎస్ తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లలో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో %ూఎజు% టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను,మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.ఖమ్మం కమీషనరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (06 ఏప్రిల్ 2024 ) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 96 నిర్వహించడం జరిగింది....ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 26 మంది అమ్మాయిలు మరియు మహిళలు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది.మార్చ్ నెలలో 09 ఫిర్యాదులు రాగ 4 పెట్టీ కేసులు, 3 గురికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది. అవగాహన కార్యక్రమాలు 35 నిర్వహించడం జరిగినది. గత కొన్ని రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మరియు పార్కు వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 06 మందిని ఆకతాయి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది.ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 8712659222 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

# తెలంగాణ జన జాతరను విజయవంతం చేయండి

## నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం అర్బన్,ఎప్రిల్5(జనంసాక్షి)

తుక్కగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించనున్న తెలంగాణ జన జాతరను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పీసీసీ ఇన్చార్జి శివ కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....హస్తం అగ్రనాయకత్వం అధ్యక్షతన తెలంగాణ గడ్డపై ప్రకటించే మేనిఫెస్టో దేశ దశ దిశను మార్చనుందని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలను ప్రకటించ నుందని తెలిపారు.దేశంలో అందరూ ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ కాశీ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్ర, జోడో న్యాయ యాత్ర చేసి కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించారాని అన్నారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ రాజ్యాంగ బద్ధ సంస్థలను ఉపయోగించుకొని రాచరిక పాలన సాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ నిరంకుశ విధానానికి తుక్క గూడ సభ నుండే చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి వేలాది సంఖ్యలో కార్యకర్తలు తరలి తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఖమ్మం నియోజకవర్గం పార్లమెంటరీ పీసీసీ ఇంచార్జ్ శివకుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా ఖమ్మంకు ఎంతో ప్రాధాన్యత ఉందని అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన జిల్లా ఖమ్మం అని అందుకు ఖమ్మం జిల్లా వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. అదేవిధంగాదేశంలో బిజెపి విధానాలతో ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందని, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను మంట కలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపిని గద్దె దించడానికి తెలంగాణ అసెంబ్లీలో ఇచ్చిన మెజారిటీని రాహుల్ గాంధీకి ఇచ్చి ప్రధానిగా చేద్దాం అని అన్నారు. నిరుద్యోగ, శ్రామిక, మహిళా, కార్మిక, కర్షక అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా మ్యానిఫ్యాస్టో రూపొందించడం జరిగింది అని అన్నారు. ఖమ్మం జిల్లా నుండి అత్యధిక మంది తరలి వచ్చి జన జాతర సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదల అధ్యక్షుడు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సేల్ ఉపాధ్యక్షులు కొంటేముక్కల నాగేశ్వరరావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు నగర గడ్డి కొప్పుల ఆనందరావు సీనియర్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్,%అంబఅ% నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్, మహిళ నాయకురాలు కొత్తపల్లి పుష్ప డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లింకు తోఫా వితరణ



కారేపల్లి, ఏప్రిల్ 5(జనంసాక్షి) : కారేపల్లిలోని ముస్లింలకు బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ సో'షల్ మీడియా ఇంచార్జ్ ఎస్‌కె.గౌసుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులు(తోఫా) అందజేశారు. రంజాన్ మాసంను పురస్కరించుకోని కారేపల్లిలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత ఎండీ.బాబు, ముస్లిం పెద్ద సాధిక్ అలీలు మాట్లాడుతూ జీవితంలో ఎంతసంపాధించింది, ఎంత దాచింది ముఖ్యంకాదని, మంచి పనులు ఏమి చేశామనేదే మిగులుతాయన్నారు. అకలిని అర్థం చేసుకోవటానికే భగవంతుడు ఉపవాస దీక్షచేయాలని ప్రబోధించారన్నారు. అల్లా కరుణకు సహనం కావాలని, సహనంతోనే అల్లా ప్రసన్నం సాధ్యమన్నారు. గౌసుద్దీన్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో గౌసుద్దీన్ ఇంటింటి తిరిగి చేసిన సేవలు మరవలేని యన్నారు. ప్రతిసంవత్సరం రంజాన్ కు పేద ముస్లింలతో పాటు ఇతర పేదలకు సాయం చేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ముస్లిం పెద్దలు నసీరుద్దీన్, ఖలీలుల్లాఖాన్, చాంద్ పాషా, ఖైరుద్దీన్, అఫ్జల్‌మియా, మున్వర్, సద్దాం, సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తోటకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మినరల్ వాటర్

## పౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు విస్తృతం



కారేపల్లి, ఏప్రిల్ 5(జనంసాక్షి) : తోటకూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి, రేగులగూడెం, సింగరేణి పంచాయతీలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్లను ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య-సత్యవతి దంపతులు శుక్రవారం ప్రారంభించారు. సురక్షిత నీటిని ప్రజలకు ఉచితంగా అందజేయడానికి రూ 22 లక్షల వ్యయంతో ప్రత్యేకమైన షెడ్లలో వాటర్ ప్లాంట్ నిర్మించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య తెలిపారు. ఫౌండేషన్ ద్వారా మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీనివాసరావు సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, రైతుబంధు మాజీ మండల కన్వీనర్ హనుమకొండ రమేష్, మాజీ సర్పంచులు భూక్య కల్పన ఈసం అరుణ భద్రం, గ్రామ పెద్దలు మండెపూడి సత్యనారాయణ, చెరుకూరి రాజా గుజ్జర్లపూడి శీను, చెరుకూరి మురళి, కొండబాల వెంకటేశ్వర్లు, తోటకూరి అనంతరామయ్య, కందుల సామేలు, నూకల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో గండి యాదన్న స్మారక భవనం

కారేపల్లి, ఏప్రిల్ 5(జనంసాక్షి) :

సీపీఐ(ఎంఎల్) నాయకులు అమరజీవి గండి యాదగిరి(యాదన్న) స్మారక భవనంను కారేపల్లిలో నిర్మించనున్నట్లు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కారేపల్లి, కామేపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీఫ్, సహాయ కార్యదర్శి ఎన్వీ రాకేష్, గుగులోత్ తేజా నాయక్‌లు తెలిపారు. శుక్రవారం కారేపల్లిలో జరిగిన మాస్‌లైన్ సమావేశంలో వారు మాట్లాడుతూ కారేపల్లి, కామేపల్లి ప్రాంతాల్లో అవేక ప్రజాపోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గని ప్రజా సమస్యలను పరిష్కరించారన్నారు. నిర్భంధాలు, జైలు జీవితాన్ని ఎదుర్కొని ప్రజా ఉద్యమాలను నిర్మించారని కొనియాడారు. అనారోగ్యంతో అమరుడైన యాదన్న స్మృతికి చిహ్నంగా కారేపల్లిలో ప్రజా పోరాటాల వేదికగా భవనం నిర్మించటం జరుగుతుందన్నారు. భవన శంకుస్థాన 6వ తేదిన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు రావుల నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న నూతన ప్రభుత్వం

ఖమ్మం ఆర్సి,ఎప్రిల్5(జనంసాక్షి): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 46 వ జిల్లా మాసభలను ఘనంగా ఖమ్మంలో ప్రారంభించుకున్నారు ప్రారంభ సూచికగా జండా ఆవిష్కరణ చేసి అమరవీరులకు నివాళులర్పిం చడం జరిగింది. తదనంతరం ప్రారంభలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు గారు మాట్లా డుతూ ఈ దేశ స్వాతంత్రం కోసం 23 ఏళ్ల వయసులోని సైతం చిరునవ్వుతో ముద్దాడినటువంటి భగత్ సింగ్ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని విద్య రంగ సంస్థల పరిష్కారం కోసం ముందుకెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు. మహాసభలో ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్య దర్శి నాగరాజు గారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా విద్యారంగా నిర్లక్ష్యం చేసి స్కాల ర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు డైట్ చార్జీలను ఇవ్వకుండా ఇదే రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది వారి మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ముందుకెళుతుందని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని 9 నెలలుగా డైట్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని తెలియ చేశారు లేనిపక్షంలో విద్యార్థుల తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు. మరొక వక్త రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వీరభద్రం మాట్లాడుతూ విద్యారంగంలో సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాడే సంగం ఎస్ఎఫ్ఐ అని భవిష్యత్తులో ఇంకా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తాము అని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు వెంకటేష్ ,సరళ, సంగీత సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్ , వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు వీరేందర్, వెంకటలక్ష్మి ,నాగరాజు, ఉమేష్ ,వరుణ్ , యశ్వంత్ వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు శ్వేత, తిరుమల్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.